
పరవాడలో నిర్మించిన మినీ స్టేడియం


నాడు- నేడులో అభివృద్ధి చేసిన నంగినారపాడు పాఠశాల


చూడముచ్చటగా.. సత్యానగర్ పార్క్

నిత్యం ప్రజాక్షేత్రంలోనే...

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రజాప్రతినిధులు ఐదేళ్ల నుంచి ప్రజలతో మమేకమవుతున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకొని పరిష్కరించారు. సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులు తెలుసుకుంటూ ప్రభుత్వం తరపున ఎంతమేర లబ్ధి చేకూరిందో ప్రజలకు వివరించారు. అర్హత ఉండి పథకాలకు అందని వారికి మంజూరు చేయించి ప్రజల పక్షాన నిలిచారు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్. కేవలం ఎన్నికల కోసం వచ్చారు జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు.


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అదీప్‌రాజ్(ఫైల్)


కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉన్న నంగినారపాడు హైస్కూల్


పెదగాడిలో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్


వాలిమెరకలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

ప్రజల మనిషి అదీప్‌రాజ్

- కోవిడ్ సమయంలో భారీస్థాయిలో వితరణ
- పెట్రో వర్సిటీ తరలిపోకుండా కీలక భూమిక
- ప్రతిపక్షమైనా.. అధికార పక్షమైనా ప్రజలతోనే అదీప్‌రాజ్

- 21 ఏళ్లకే సర్పంచ్‌గా రాజకీయ ఆరంగేట్రం చేసిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ సరిగ్గా తొమ్మిదేళ్ల కిందట పెందుర్తి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ బాధ్యతలు చేపట్టారు. సీనియర్లు, జూనియర్లను కలుపుకుంటూ పార్టీని సమర్థవంతంగా నడిపారు. అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోరాట స్ఫూర్తితో అనుక్షణం ప్రజాసమస్యలపై పోరాడి నాయకుడిగా రాటుదేలారు.
- సర్పంచ్‌గా 70 మంది నిరుపేదలకు తన సొంత నిధులతో ఇళ్లు కట్టించి అందజేశారు.
- ప్రజలకు సామాజికంగా, వ్యక్తిగతంగా ఏ కష్టం వచ్చినా వెంటనే ఆదుకునే తత్వాన్ని అలవరుచుకున్న అదీప్‌రాజ్.. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున బరిలో నిలిచి దాదాపు 30 వేల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు.
- అధికారంలోకి వచ్చిన తర్వాత అదీప్‌రాజ్ ప్రజలకు మరింత చేరువయ్యారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ పథకాలు అందేలా కృషి చేశారు.
- అదీప్‌రాజ్ చొరవతో రికార్డు స్థాయిలో నియోజకవర్గంలో 33 వేల మందికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయించారు.
- ముఖ్యంగా కోవిడ్ కష్టకాలంలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని సమయంలో నియోజకవర్గంలోని నిరుపేదలకు ఎమ్మెల్యే అదీప్ రాజ్ అండగా నిలిచారు. ప్రభుత్వం నుంచి అందిన సహాయంతో పాటు తన సొంత నిధులు రూ.2 కోట్లకు పైగా వెచ్చించి నిరుపేదలకు నిత్యావసరాలు, మందులు అందించారు. అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి కోవిడ్ బాధితులను ఆస్పత్రులకు తరలించారు.
- మా నమ్మకం నువ్వే జగన్.. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతీ గడపనూ రెండు మూడు సార్లు సందర్శించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించేలా కృషి చేశారు.

పెందుర్తి: ఎందరో రాజకీయ ఉద్దండులను అందించిన ప్రాంతం పెందుర్తి నియోజకవర్గం. దొడ్డిదారిలో కాకుండా ప్రజాక్షేత్రంలో ఉంటూ ఇక్కడి నేతలు ఎదిగారు. స్థానిక సమస్యలపై పోరాటాలు చేసి తమ వెన్నంటి ఉన్న వారిని ఇక్కడి ప్రజలు ఆదరిస్తారు. ఆ విషయంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే అన్నంరెడ్డి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ముందు వరుసలో ఉన్నారు. ఎమ్మెల్యే అదీప్‌రాజ్ నిరంతరం ప్రజలతోనే ఉన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు పార్టీలకు అతీతంగా నియోజకవర్గ వాసులకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితిలో నేనున్నాంటూ ప్రజలకు ఎమ్మెల్యే అదీప్‌రాజ్ భరోసా కల్పించారు. ఆ కష్టకాలంలో కోట్లాది రూపాయలతో సరుకులు, ఇతర అవసరాలు తీర్చారు. అందరూ నా వారే అని 'అన్నం'పెట్టే యువనేతగా అదీప్‌రాజ్ గుర్తింపు పొందారు.

అభివృద్ధిలో అదీప్‌రాజ్ మార్కు

- ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రతిపాదనతో పెందుర్తి-సబ్బవరం రహదారి పునఃనిర్మాణ పనులు రూ.14 కోట్లతో చేపట్టారు.
- బీఆర్‌టీఎస్ రహదారి నుంచి సుజాతనగర్ సీ-2 జోన్ పార్కు వరకు రూ.2.99 కోట్లతో రహదారి నిర్మించారు.
- పెందుర్తి-పులగానివానిపాలెం రోడ్డును రూ.1.98 కోట్లతో నిర్మించారు.
- జీవీఎంసీ విలీన ప్రాంతాల్లో పార్కులను రూ.20 కోట్లతో అభివృద్ధి చేశారు.
- సబ్బవరంలోని ప్రతిష్టాత్మక పెట్రో యూనివర్సిటీ వేరే రాష్ట్రానికి తరలి పోకుండా అడ్డుకోవడంలో అదీప్‌రాజ్ కీలక భూమిక పోషించారు. ఎమ్మెల్యే అదీప్‌రాజ్ న్యాయపరంగా పోరాటం చేసి రైతులకు మేలు చేసి యూనివర్సిటీ ఇక్కడే ఉండేలా కృషి చేశారు.
- పరవాడ-భర్నికం రహదారి నిర్మాణం కోసం రూ.60 లక్షలు, పరవాడ-తానాం-ఎన్‌హెచ్-5 రహదారి నిర్మాణం రూ.2 కోట్లు, విసన్నపేట-వాడచీపురుపల్లి రోడ్డు నిర్మాణం కోసం రూ.1.80 కోట్లు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టారు.
- పరవాడ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ సమీపంలోని మినీ స్టేడియం కోసం రూ.2 కోట్లు నిధులు తీసుకువచ్చి దాన్ని పూర్తి చేశారు.
- ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లు..అధికారంలో ఉన్న ఐదేళ్లు స్థానికంగానే ఉంటూ ప్రజలకు సేవలందించిన అదీప్‌రాజ్ ప్రజాప్రతినిధిగా కొనసాగితే మరింత ఉన్నతంగా సేవలందిస్తారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

వలస పక్షి పంచకర్ల

- 2014 నుంచి పెందుర్తి వైపు చూడని పంచకర్ల
- పదవుల కోసం నియోజక వర్గాలు, పార్టీలు మారుతున్న రమేష్ బాబు
- కోవిడ్‌లో సైతం పెందుర్తి వైపు చూడని వైనం

- పదవుల కోసం పాకులాడే వ్యక్తి పంచకర్ల రమేష్‌బాబు అని జిల్లాలో నానుడి. రాజకీయంగా కనీస విలువలు పాటించకుండా పదవి కోసం చొక్కా మార్చినంత సులువుగా పార్టీలు మార్చేస్తారు పంచకర్ల రమేష్‌బాబు. వ్యాపారాల్లో ఉన్న రమేష్‌బాబు 2009 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజారాజ్యం తరపున పెందుర్తిలో పోటీ చేశారు.త్రిముఖ పోటీ కావడంతో పంచకర్ల రమేష్‌బాబు గెలుపొందారు.
- కొంతకాలానికే ప్రజారాజ్యం పార్టీని రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్‌లో విలీనం చేసిన తర్వాత పంచకర్ల అధికార(కాంగ్రెస్) ఎమ్మెల్యేగా అవతారం ఎత్తారు. 2014 ఎన్నికల వరకు పంచకర్ల అనుచరులు పెందుర్తిలో ఆడిందే ఆట..పాడిందే పాటగా సాగింది. పెందుర్తిలో భూ ఆక్రమణలు, దౌర్జన్యాలకు పంచకర్ల, అతని అనుచరులు ఆజ్యం పోశారని ఇప్పటికీ పెందుర్తి వాసులు చెప్పుకుంటున్నారు.
- రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన పంచకర్ల టీడీపీ జెండా పట్టుకుని పెందుర్తి నుంచి యలమంచిలికి ఎగిరిపోయారు.
- 2014 నుంచి ఐదేళ్లపాటు టీడీపీ అధికారం ఉండడంతో నీరు-చెట్టు, ఇతర ప్రభుత్వ పథకాలతో పాటు యలమంచిలి ప్రాంతంలోని ప్రభుత్వ భూములను కొల్లగొట్టారనే ఆరోపణలు ఉన్నాయి.
- 2019లో అక్కడి నుంచే పోటీ చేసిన పంచకర్లను యలమంచిలి ప్రజలు ఓడించారు. దీంతో కొన్నాళ్లు స్తబ్దుగా ఉన్న రమేష్‌బాబు రెండేళ్ల కిందట వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ అతడిని గౌరవించి జిల్లా అధ్యక్షుడిగా పదవి ఇస్తే కొన్నాళ్లకే జనసేనలో చేరారు.
- ఇలా పదేళ్లలో ఐదుసార్లు కండువాలు మార్చారు. 2024 ఎన్నికలకు పంచకర్ల తిరిగి జనసేన తరపున పెందుర్తిలో వాలారు.
- కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితిలో పెందుర్తి వైపు చూడని రమేష్‌బాబును నమ్మే పరిస్థితి లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి


మొగలిపురంలో బండమ్మ తల్లిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తదితరులు


ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌తో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహిళలు


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అదీప్‌రాజ్, రవికుమార్ తదితరులు

సబ్బవరం: రాజకీయ చైతన్యం కలిగిన మొగలిపురం ప్రజలు ఈ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పిలుపునిచ్చారు. మండలంలోని మొగలిపురం,మల్లునాయుడుపాలెం గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మొగలిపురంలోని బండమ్మతల్లి, రాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మొగలిపురంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఒక నాయకుడి ఆధ్వర్యంలో తామంతా కలిసి పనిచేసి ఈ ప్రాంతానికి ఎంతో వైభవం తీసుకొచ్చామన్నారు. ఇప్పుడు గండి రవికుమార్ ఆ పాత్ర పోషిస్తారని చెప్పారు. సంక్షేమం,అభివృద్ధితో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలిచి తనను ఎమ్మెల్యేగా,బూడి ముత్యాలనాయుడును ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

గండి రవి కమార్ మాట్లాడుతూ సామాన్యులను సైతం ఉప ముఖ్యమంత్రులుగా,మంత్రులు,ఎమ్మెల్యేలు చేయగలిగే సత్తా రాజశేఖరరెడ్డి కుటుంబానికే చెందిందన్నారు. టీడీపీ సానుభూతి పరులకు కూడా అనేక సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలన్నారు. గండి బాబ్జీకి,పీలా గోవింద్ సత్యనారాయణకు సీటు రాకుండా రెండు సార్లు అడ్డుపడిన పంచకర్ల రమేష్ బాబు వెంట నడిచి గెలిపించేందుకు పనిచేస్తామా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, బయలపూడి భగవాన్ జయరాం, పార్టీ మండల కన్వీనర్ కర్రి బాబు,పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మోపాడ అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కాపుశెట్టి శేషుబాబు, బోను గంగునాయుడు,పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు,ఐడీ బాబు, దేముడు,మల్లునాయుడుపాలెం సర్పంచ్ బోను దేవుడమ్మ,ఎంపీటీసీ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

80 కుటుంబాల చేరిక

మొగలిపురంలో వైఎస్సార్‌పార్టీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్ ఆధ్వర్యంలో టీడీపీని వీడి 80 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరివారిలో ఉప సర్పంచ్ సిరపరపు వాసు, వార్డు మెంబర్లు అప్పికొండ నారాయణ,గోతిరెడ్డి కనకరాజు, బయలపూడి సుజాత,బంగారయ్య దంపతులు,నాయకులు ఎమ్మెల్యే దేముడు ,పైల దేముడు,సిరపరపు బాల,గండి సురేష్,గండి సోమునాయుడు,గురి సత్తిబాబు,గొర్లి రమణ,కరక రాము,గురి శ్రీనివాస్,గురి రవికుమార్,గండి దేముడు నాయుడు,పట్నాల సత్యనారాయణ,పోతిరెడ్డి కాసు,బోకం లక్ష్మి తదితరులు ఉన్నారు.

వలస పక్షులను తరిమి కొట్టండి


ప్రచార సభకు హాజరైన సతివానిపాలెం ప్రజలు

- ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్


కోట నరవలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పెందుర్తి: 'ఐదేళ్ల పాటు మీలో ఒక్కడిగా ఉన్నాను..ఏ కష్టం వచ్చినా ముందున్నాను..కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో మీతోనే నడిచాను..ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమాన్ని మీకు సక్రమంగా అందేలా చేశాను..అభివృద్ధికి బాటలు వేశాను. మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మమ్మల్ని ఆశీర్వదించండి..సంక్షేమాన్ని సుస్థిరం చేస్తాం..అభివృద్ధిని కొనసాగిస్తాం' అంటూ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవీఎంసీ 88వ వార్డు నరవ, కోటనరవ, సతివానిపాలెం, గరవజగ్గయ్యపాలెం ప్రాంతాల్లో ఆదివారం అదీప్‌రాజ్ విస్తృత ప్రచారం చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో మహిళలు, యువకులు, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. అన్నిచోట్ల సీఎం వైఎస్ జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో, మెరుగుపరిచిన నవరత్నాల పథకాల గురించి అదీప్‌రాజ్ ప్రజలకు వివరించారు. ప్రజా రంజక పాలన అందించిన వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌పై ఓటేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బలపరచాలని కోరారు. రోజుకో పార్టీ.. ఎన్నికలకో నియోజకవర్గం మార్చే వలస పక్షులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అదీప్‌రాజ్ కోరారు. పార్టీ సీనియర్ నేతలు గంట్రెడ్డి మహాలక్ష్మినాయుడు, దాడి నూకరాజు, చొప్పా నాగరాజు, కుంచబాబు, గురుమూర్తి, అప్పలరాజు, భూలిరాజు, వీరునాయుడు, శ్రీను, వంగలపూడి గణేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రచారం.. ముమ్మరం


కలపాకలో ప్రచారం సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

పరవాడ: వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని ఇంటింటికీ వెళ్లి వివరించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు స్థానిక నాయకులతో కలిసి ఆదివారం కలపాక, వాడచీపురుపల్లి, ముత్యాలమ్మపాలెం, నాయుడుపాలెం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కలపాక గ్రామ సర్పంచ్ బొండా కనకారావు, ఎంపీటీసీ చప్పా ప్రభా సన్యాసిరావు పాల్గొన్నారు.

- వాడచీపురుపల్లిలో అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తండ్రి అన్నంరెడ్డి సత్యనారాయణ, స్థానిక పార్టీ నాయకులు కూండ్రపు తాతాజీ, బురదరాజు, దలాయి రాము, చరణ్‌రాజ్, బండి ముత్యాలు, ఎం.అప్పారావు, ఉమా మహేశ్వరి, వాడచీపురుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.
- ముత్యాలమ్మపాలెంలో సచివాలయ కన్వీనరు బొంది అచ్చిబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మత్స్యకారులకు ఆదుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో అండగా నిలవాలని అచ్చిబాబు పిలుపునిచ్చారు.
- నాయుడుపాలెంలో సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు.


వాడచీపురుపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు


నాయుడుపాలెంలో..

పెందుర్తి: ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ తరపున రాంపురం పంచాయతీలో సర్పంచ్ అన్నంరెడ్డి శిరీష, 97వ వార్డులోని గిరిప్రసాద్‌నగర్, కార్మిక నగర్‌లో వార్డు అధ్యక్షుడు మెంటి మహేష్ ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి షఫీ ప్రచారం

పెందుర్తి ప్రాంతంలో ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్ షఫీ ఉల్లా విస్తృత ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.

93వ వార్డులో..

సింహాచలం: జీవీఎంసీ 93వ వార్డు పరిధిలోని దుర్గానగర్, సాయిదుర్గానగర్‌లో ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ 93వవార్డు ఇన్‌చార్జి దాసరి అన్నపూర్ణ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌తో పాటు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


రాంపురంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అన్నంరెడ్డి శిరీష


93వవార్డు దుర్గానగర్‌లోప్రచారం నిర్వహిస్తున్న దాసరి అన్నపూర్ణ తదితరులు

కార్యక్రమంలో 93వవార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి సత్తిబాబు, బండి సత్తిబాబు, వినోద్, ముత్యాలనాయుడు, శ్రీకాంత్, సంపత్‌వర్మ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నాయకుల చేరిక


పార్టీలో చేరిన ముత్యాలమ్మపాలెం టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ: ముత్యాలమ్మపాలెం సచివాలయ కన్వీనర్ బొంది అచ్చిబాబు ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. రాంపురంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీకి చెందిన కొవిరి నర్సయ్య, మహేష్, చింతకాయల శివాజీ, సూరాడ ముత్యాలు కుటుంబాలకు చెందిన వారికి అదీప్‌రాజ్ వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సూరాడ మసేను తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మరిడిమాంబ పండగ


పూజలందుకున్న మరిడిమాంబ

పెందుర్తి: పెందుర్తి వాసుల ఆరాధ్య దేవత మరిడిమాంబ వార్షిక పండగను ఆదివారం వేడుకగా నిర్వహించారు. అమ్మవారికి విశేష అలంకరణ చేసి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తులు అగ్ని గుండాలు తొక్కారు. పసుపు-కుంకుమలు, చీరలు, ముడుపులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం ప్రసాద వితరణ చేపట్టారు. పలువురు నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మజ్జిగ వితరణ చేశారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాణసంచా కాల్పులు అబ్బురపరిచాయి.


కళాకారుల సందడి

ప్రసూతి వైద్యుల నూతన కార్యవర్గం ఎంపిక


గైనకాలజీ వైద్యుల నూతన కార్యవర సభ్యులు

మహారాణిపేట : అబ్‌స్టాటిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ విశాఖపట్నం (ఓజీఎస్‌వీ) 2024-25 సంవత్సరానికి నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. డాక్టర్ వై.ఎల్.నరసింగరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్ వి.సీతా రామరాజు నుంచి డాక్టర్ వై.ఎల్.నరసింహారావు బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శిగా డాక్టర్ కిరణ్మయి గొట్టాపు ఎంపికయ్యారు. సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆర్.శశిప్రభ, డాక్టర్ బి.ఎస్.కృష్ణమ్మ, డాక్టర్ టి.రాధ, డాక్టర్ టి.పద్మావతి, ప్రసూతి వైద్యులు పాల్గొన్నారు.

సమాజ సేవకురాలు రమాదేవికి కన్నీటి వీడ్కోలు


రమాదేవి (ఫైల్)

మహారాణిపేట : సమాజ సేవకురాలు, రచయిత్రి చెక్కా రమాదేవికి కళాకారులు, సమాజ సేవకులు, అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఎంవీపీ కాలనీలో ఉన్న ఇంట్లో శనివారం తెల్లవారుజామున ఆమె గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. ఆమె భౌతిక కాయానికి కుటుంబ సభ్యులతో పాటు నగరంలోని కళాకారులు నివాళులు అర్పించారు. ఆమెతో ఉన్న అనుబంధాన్ని తలచుకొని కన్నీళ్లు పెట్టుకున్నారు. చారిటీ బాక్స్ ద్వారా ఎంతో మంది పేదలకు సేవ చేశారు. ఒక మార్గదర్శకురాలిగా ఉండేవారు. చారిటీ బాక్స్ ప్రతినిధులు ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు. తన భౌతిక కాయం కూడా వృథాగా పోకూడదన్న ఉద్దేశంతో ముందుగానే సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్‌కు డొనేట్ చేశారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాయత్రి మెడికల్ కళాశాలకు భౌతికకాయాన్ని అందజేశారు.